క్లుప్తంగా

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



మోపాల్: మండలకేంద్రలో ఆదివారం 'చలో హైదరాబాద్' కార్యక్రమ వాల్‌పోస్టర్లను ప్రజా పంథా మాస్‌లైన్ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న ప్రజాపంథా మాస్‌లైన్ ఆధ్వర్యంలో 'చలో హైదరాబాద్' ధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ధర్నాకు కార్మికులు, కర్షకులు అధికసంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు చంద్రపు సాయాగౌడ్, దండు గంగమల్లు, పద్మ, అమృత, రాజయ్య, చంద్రయ్య, రాజు, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

రజకులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో రజకులపై విధించిన సాంఘిక బహిష్కరణ వెంటనే ఎత్తి వేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆదివారం రజక సంఘ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు బాధితులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. రెవెన్యూ పోలీస్ యంత్రాంగం రజకులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. అనంతరం జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు జగడం పోచన్న, భూషణ్, శ్రావణ్, సురేష్, మోహన్, అభిమన్యు, పవన్, పద్మ, శ్యామల, చిన్నబాయి పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు



నిజామాబాద్‌రూరల్: నగరంలో ఆదివారం ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ కంఠేశ్వర్ అధ్యక్షుడు శ్రీ రామానంద రాయ గౌరదాస్ మాట్లాడుతూ.. ఇస్కాన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సభ్యులు బలరాం, నిదయచంద్, రమణ గోపిష్, సాయిలు, సార్యనాథదాస్, పెద్ద సాయన్న పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్‌గౌడ్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా భూమాగౌడ్, దశాగౌడ్, రాజుగౌడ్ అలాగే ఉపాధ్యక్షులుగా నాగేశ్‌గౌడ్, గణేష్‌గౌడ్, కోశాధికారిగా రాజుగౌడ్, సభ్యులుగా నర్సాగౌడ్, లింబాగౌడ్, సతీష్ గౌడ్, రాజుగౌడ్, గంగాగౌడ్, నారాగౌడ్, శేఖర్ గౌడ్ ఎన్నికయ్యారు.

ఈ రోడ్లపై ప్రయాణం నరకమే

- అధ్వానంగా ఖానాపూర్ రోడ్లు
- పట్టించుకోని అధికారులు





ఖానాపూర్‌లో గుంతలు, బురదమయమైన రోడ్లు

నిజామాబాద్‌రూరల్: నగరంలోని ఒకటో డివిజన్ పరిధిలోగల ఖానాపూర్ రోడ్లు అధ్వానంగా మారాయి. రహదారులపై గుంతలు ఏర్పడటంతోపాటు గుంతల్లో వర్షపు నీరు నిలిచి ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో చిన్నవర్షానికే రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. ఈ గ్రామం మీదుగా గుండారం, తిర్మన్‌పల్లి, నవీపేట, బాసర, జన్నేపల్లి గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. కానీ రోడ్లు అధ్వానంగా మారడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురైన ఘటనలు సైతం ఉన్నాయి. ఈ ప్రాంతంలో రైస్‌మిల్లులు ఎక్కువగా ఉండటంతో భారీ వాహనాలు సైతం ఎక్కువగా రాకపోలు సాగిస్తుంటాయి. దీంతో రోడ్లు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నూతన రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

ఖానాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. గుంతలమయమైన రోడ్లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలి. – కొర్వ రాజేంద్రప్రసాద్, ఒకటో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు

హెల్మెట్ ధరించకపోతే కఠిన చర్యలు



కోరట్‌పల్లిలో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న డిచ్‌పల్లి పోలీసులు



నగరంలో..



డిచ్‌పల్లి: హెల్మెట్ ధరించకుండా వాహనాన్ని నడిపే ద్విచక్ర వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిచ్‌పల్లి ఎస్సై మహేష్ తెలిపారు. మండలంలోని కొరట్‌పల్లి గ్రామంలో ఆదివారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

ఖలీల్‌వాడి: నగరంలోని నాలుగోటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వాహనాదారులకు ఎస్సై శ్రీకాంత్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. అనంతరం వారితో హెల్మెట్లను కొనుగోలు చేయించారు.

మోపాల్: మండలంలోని వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ యాదగిరి గౌడ్ సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు పాటించని 20 మందికి రూ.2వేలు జరిమానాలు, ఒక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకుంటే జరిమానాలు విధిస్తామన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



సిరికొండలో రాస్తారోకో చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

సిరికొండ: కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం మండల కేంద్రంలో పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, పీవైఎల్ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. దుండగుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయా సంఘాల ప్రతినిధులు రమ, అనీస్, ఆశిష్, రమేష్, జమున, దామోదర్, లత, బాబన్న, లింబాద్రి, ఎర్రన్న, కిషోర్, లతిక, స్వరూప పాల్గొన్నారు.



నగరంలో మాట్లాడుతున్న సీఐటీయూ సభ్యులు

నిజామాబాద్ రూరల్: పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలిపై హత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీబీఐ వెంటనే దర్యాప్తును పూర్తి చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా న్యాయ విచారణ చేపట్టాలన్నారు. మౌనిక, లక్ష్మి, మమత, విజయ, లక్ష్మి, సరిత, రాధిక, దుర్గా పాల్గొన్నారు.

నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి హాజరై, మాట్లాడారు. దేశవ్యాప్తంగా పటిష్టమైన షీటీం వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నగరంలో పశ్చిమ బెంగాల్ వైద్యురాలి హత్యాచారం ఘటనలో నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు.నాయకులు రాచకొండ విగ్నేష్, దీపిక, ప్రసాద్, రాజు, కార్తీక్, ఆల్తమాస్, వినీత్, శ్రావణ్, వరప్రసాద్, అస్లం పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



వివేక్‌నగర్ తండాలో గోధుమబుట్టలతో గిరిజనులు



నడిపల్లి తండాలో..

డిచ్‌పల్లి/మోపాల్(నిజామాబాద్‌రూరల్)/జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆదివారం గిరిజనులు తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిచ్‌పల్లి మండలం నడిపల్లి తండాలో గిరిజనులు ఈశ్వర్ సింగ్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు, యువతులు, పిల్లలు పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలు చేశారు. అనంతరం మొలకెత్తిన గోధుమ బుట్టలను తలపై పెట్టుకుని తండా శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. జక్రాన్‌పల్లి మండలం వివేక్‌నగర్ తండాలో గిరిజన యువతులు నెత్తిన గోధుమ బుట్టలను పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. సాంప్రదాయ నృత్యాలు చేస్తూ చెరువులో నిమజ్జనం చేశారు. నగర శివారులోని ఆర్యనగర్ బంజారా కాలనీలో బంజారా కుటుంబాల ఆధ్వర్యంలో భవానీ మాతా సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోధుమ బుట్టలతో ఊరేగింపు నిర్వహించి, నిమజ్జనం చేశారు.



ఆర్యనగర్‌లో గోధుమ బుట్టలతో గిరిజనులు

పాపన్నగౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకం





నగరంలో నివాళులు అర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు.. మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో..

సాక్షి నెట్‌వర్క్: మొఘల్ పాలకుల అరాచకాలను ఎదిరించి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని గౌడ సంఘం ప్రతినిధులు అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆదివారం పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గౌడ సంఘాలు, బీసీ సంఘాలు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్‌ల ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆయన పోరాటాలను కొనియాడారు. కార్యక్రమాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు, నాయకులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

సర్దార్ పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి



నివాళులు అర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: సర్దార్ పాపన్నగౌడ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, నేటి యువత పాపన్నగౌడ్ అడుగుజాడల్లో ముందుకు సాగాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో గల పాపన్నగౌడ్ విగ్రహానికి ఆదివారం బీజేపీ ఓబీసీ మోర్చా అర్బన్‌శాఖ ఆధ్వర్యంలో ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులను గమనించిన పాపన్నగౌడ్ గెరిల్లా సైన్యం ఏర్పాటుచేసి మొగల్ రాజులపై ఉద్యమించాడని, పన్నుల పేరిట ప్రజలను వేధించడాన్ని అడ్డుకున్నారన్నారు. నాయకులు మాదాసు స్వామి యాదవ్, కోడూరు నాగరాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్, కాషా గౌడ్, శ్రవణ్, లక్ష్మణ్, ఓబీసీ నాయకులున్నారు.

రైతులందరికీ రుణమాఫీ



కొండాపూర్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



గన్నారంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ/ఇందల్వాయి: రాష్ట్ర ప్రభుత్వం రైతులందరి రుణాలను మాఫీ చేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహన్ని ఎమ్మెల్యే ఆదివారం ఆవిష్కరించారు. అలాగే ఇందల్వాయి మండలం గన్నారం గ్రామ ముఖ ద్వారం వద్ద ఉన్న పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజాంసేనలకు ఎదురొడ్డి పోరాడిన యోధుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు గల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లక్ష వరకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి, మాఫీ చేయకుండా ఇప్పుడు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, కిషోర్ గౌడ్, మహేష్‌గౌడ్, రవీంధర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, చంద్రాగౌడ్, శ్రీధర్, జగన్, గౌస్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలో ఎమ్మెల్యేను అడ్డుకునేందుకు యత్నించిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు.

ఓబన్న విగ్రహావిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రెండోవార్డులో స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డెర ఓబన్న విగ్రహాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్యశ్రీనివాస్ ఆవిష్కరించారు. విగ్రహ దాతలు మాజీ పీసీసీ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, కౌన్సిలర్ ఖాందేష్ సంగీతను వారు అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌మున్ను, కౌన్సిలర్లు రెహ్మాన్, ఆకుల రాము, కొంతం మురళి, భూపెందర్ పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు

ఆర్మూర్‌టౌన్: రుణమాఫీ పొందని రైతులు అధైర్యపడొద్దని, అర్హులైన రైతులందరికీ ఖచ్చితంగా రుణమాఫీ అవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మచ్చర్ల జితేందర్ అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం వారు మాట్లాడారు. సాంకేతిక కారణల వల్ల కొంతమంది రైతులకు డబ్బులు జమ కాలేవన్నారు. వ్యవసాధికారులు రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించి, ప్రభుత్వానికి నివేదిస్తారన్నారు. అర్హులైన రైతులకు అన్యాయం జరగదన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	140
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,200	వెండి (కిలో)	86,800
22 క్యారెట్స్	67,525		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	35	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	50	70	కరివేపాకు	50	70
మెంతికూర	50	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 10.25, 4.30, 10.35; మిస్టర్ బచ్చన్(తెలుగు)-1.30,7.35
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)- 10.30; తంగలాన్(తెలుగు)-1.30,7.35; ఆయ్(తెలుగు)-4.35,10.35
స్క్రీన్-3	మిస్టర్ బచ్చన్(తెలుగు)- 10.20, 10.40; డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)-1.25, 7.30; స్త్రీ-2(హిందీ) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-9.00, 7.05; మిస్టర్ బచ్చన్(తెలుగు)-12.25, 10.30; స్త్రీ-2(హిందీ)-3.50
స్క్రీన్-2	మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.10, 7.15; డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-12.35, 10.40; కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)- 4.00
స్క్రీన్-3	స్త్రీ-2(హిందీ)-9.50,1.05,10.40; ఖేల్ ఖేల్ మెయిన్(హిందీ)- 4.20; తంగలాన్(తెలుగు)-7.20
స్క్రీన్ -4	తంగలాన్(తెలుగు)-9.30, 12.50, 4.10, ఆయ్(తెలుగు)-7.30; వేదా(హిందీ)- 10.35
దేవి	కమిటీ కుర్రోళ్ళు - 11.15 , 2.15; ఆయ్ (తెలుగు)-6.15,9.15
నటరాజ్	స్త్రీ-2(హిందీ)
విజయ్	మిస్టర్ బచ్చన్(తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్(తెలుగు)

సంక్షిప్తం

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పోటీలో సిరికొండ మండల వాసి



సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన ఉమ్మాజీ నరేష్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్నారు. ఇటీవల ఎన్నికలు ఆన్‌లైన్‌లో ప్రారంభమయ్యాయి. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రధాన అనుచరుడిగా నరేష్ 2009 నుంచి కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన యూత్ కాంగ్రెస్ రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎమ్మెల్యే అనుచరుడిగా నియోజకవర్గంలో నరేష్‌కు యూత్‌లో బాగా పట్టుంది. ఈనేపథ్యంలో ఆయన ఎన్నికల్లో సునాయాసంగా గెలిచే అవకాశాలు ఉన్నాయి.

విద్యార్థులకు ప్లేట్ల వితరణ




సిరికొండ: మండలంలోని న్యావనంది జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు ఆదివారం ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహించి బదిలీ అయిన రాము 60 ప్లేట్లను వితరణ చేశారు. తన తండ్రి జ్ఞాపకార్థం ప్లేట్లను వితరణ చేసినట్లు రాము తెలిపారు. పాఠశాలలో రాముకు వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. హెచ్ఎం రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి సన్మానం



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నర్సయ్య అమెరికా పర్యటనను ముగించుకుని ఆదివారం అర్గుల్‌కు వచ్చారు. కాగా నర్సయ్య అభిమానులు, యువజన సంఘాల సభ్యులు బాలానగర్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. నాయకులు రాజు, రమేష్, మోహన్‌నాయక్, అరుణ్, అభిలాష్, ప్రణయ్ పాల్గొన్నారు.

డాక్టర్ విశాల్‌కు..



నిజామాబాద్‌నాగారం: ఆగ్రాలో ఇటీవల ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ జాతీయ మహాసభలు నిర్వహించారు. మహాసభలకు నిజామాబాద్ నగరానికి చెందిన న్యూరో సైకియాట్రిస్ట్ విశాల్ హాజరై, నూతన వైద్య విధానాలను వివరించారు. అనంతరం నిర్వాహకులు విశాల్‌ను సన్మానించారు. ధనమ్‌జయ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకుల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: మోపాల్ మండలం నర్సింగ్‌పల్లి గ్రామానికి చెందిన కొమ్మే నర్సింలు ఇటీవలో ఓ ప్రమాదంలో గాయపడ్డాడు. బాధిత కుటుంబానికి ఆదివారం శ్రీలక్ష్మీచేయూత సేవా సమితి సభ్యులు రెండు నెలల కిరాణ సామగ్రి, రూ.5వేల నగదును అందజేశారు. సంస్థ ప్రతినిధులు లక్ష్మన్, సతీష్, దేవేందర్, చంద్రశేఖర్, మహేష్, సురేష్, ఆంజనేయులు ఉన్నారు.

అన్నదాతలకు దేవుడు సీఎం రేవంత్‌రెడ్డి



కమ్మర్‌పల్లి: రైతులను ఆదుకునే దేవుడు సీఎం రేవంత్‌రెడ్డి అని టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి, మాట తప్పింది మీరు కాదా అని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ ఖరీఫ్‌లో ఇచ్చిన మాట ప్రకారం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ కూడా ఇవ్వబోతున్నట్లు సీఎం హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. నాయకులు పడిగేలా ప్రవీణ్, గోపీడీ లింగారెడ్డి, సుంకెట బు చ్చన్న, గంగారెడ్డి, సింగిరెడ్డి శేఖర్, బుచ్చిమల్లయ్య, కొమ్ముల రవీందర్, ఏనుగు మనోహర్, పెద్ది సజన్, గణేష్ ,అజార్, మణికంఠ పాల్గొన్నారు.